


# నవభూమి
## తెలంగాణ
అనుబంధం

11 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజీలు:2

www.epaper.navabhoomi.in





## కనులపండువగా కల్యాణ మహెూత్సవం

- ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మేఘూరెడ్డి దంపతులు
- వెంకటేశ్వర స్వామికి పట్టువస్త్రాల సమర్పణ

**ఖిల్లాఘణపురం-నవభూమి:** వనపర్తి జిల్లా, ఖిల్లాఘణ పురం మండలంలోని గట్టుకాడిపల్లిలో వేంక టేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభ వంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి కల్యాణా న్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘూరెడ్డి దంపతు లు స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలం బ్రాలు సమర్పించారు. అంతకు ముందు కల్పవృక్ష వాహనంపై స్వామి వారిని ఊరేగించారు. అనంతరం దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో కల్యాణ మండపానికి తీసుకువెళ్లారు. పట్టువస్త్రాలు, ఆభరణాలతో అందంగా అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. మాం గళ్యధారణ అనంతరం పూలదండల మార్పి డి సమయంలో వేద పండితుల నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత పురోహితులు స్వామి, అమ్మవార్లకు తలంబ్రాలు పోసి, భక్తులతో కలిసి పుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘూరెడ్డి దంపతులను ఆలయ కమిటీ నిర్వాహకులు పట్టువస్త్రాలతో సత్కరించి, ఆశీర్వదించారు. ఆ తర్వాత హన్మంతు సేవ నిర్వహించారు.

## శిథిలం అవుతున్న అలనాటి వైభవం



**ఖిల్లాఘణపురం-నవభూమి:** అలనాటి రాచరికానికి నిదర్శనంగా, పరిపాలనా వైభవానికి ప్రతీకగా నిలిచిన ఖిల్లాఘణపురం కోట క్రమంగా శిథిలావస్థకు చేరు తోంది. 13వ శతాబ్దంలో కాకతీయుల పరిపాలనా కాలంలో ఎత్తయిన రెండు గుట్టలను కలుపుతూ ఈ కోటను నిర్మించారు. కాకతీ యుల కళావైభవానికి దర్ప ణంగా నిలిచిన ఈ కోట చుట్టూ పరుచుకున్న ఆకు పచ్చని అందాలు సందర్శ కులకు కనువిందు చేస్తున్నా యి. కోటలోనున్న వీరాంజ నేయ స్వామి దేవాలయం, నిర్మాణాలు, శిల్ప సంపద, చెరువులు అలనాటి వైభవానికి సజీవ ప్రతీకగా నిలిచాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం నుంచి 24 కిలోమీటర్లు, వనపర్తి జిల్లా కేంద్రం నుంచి 28 కిలోమీటర్ల దూరంలో ఖిల్లాఘణపురం గ్రామ శివారు లో ఈ కోట ఉంది. బలమైన కోట గోడలు, ఆకర్షణీ యమైన, ద్వారాలు పర్యాటకులను ఆకట్టుకుంటాయి.కోట ముందు భాగంలోని ఆలయంలో కొలువు దీరిన వీరాంజనేయ స్వామి కాకతీయ పాలకులతో పూజలందుకున్నట్లు స్థానికులు చెప్తుంటారు. కోటలో భాగంగా ఎత్తయిన ప్రాంతంలో నిర్మించిన బురుజు పైన యుద్ధ సమయాల్లో శత్రువులపై దాడి చేసేం దుకు ఉపయోగించిన ఫిరంగి నేటికీ చెక్కు చెదర లేదు. కోటలో కళా నైపుణ్యం ఉట్టిపడే మూడు ప్రవేశ ద్వారాలు, సైనికుల స్థావరాలు, కోట లోపల రాతి సింహాసనం, మంత్రులు, సేవకుల నివాసాలు, సభా మందిరం తదితర నిర్మాణాలున్నాయి. మంత్రసాని మేడ గోడలు శిథిలావస్థకు చేరింది. అలాగే ఏడాది పొడవునా నీరు ఉండే దుర్గం చెరువులు, నేతి గుండం, పాల గుండం, చీకటి చెలిమె అప్పట్లో ప్రజల దాహార్తిని తీర్చాయి. పెద్ద బండరాళ్ల మధ్యలో ఉండే దొంగల బాట, ఎత్తయిన బండరాళ్లు యువతీ, యువకులకు ట్రెక్కింగ్ చేయడానికి అనువైన ప్రాంతా లున్నాయి. అప్పటి మట్టి గోడల ఇళ్లు, కట్టడాలు, చుట్టూ ప్రకృతి అందాలు కనుల విందు చేస్తాయి.ఖిల్లాఘణపురం ప్రాంతాన్ని కాకతీయ సామ్రాజ్యానికి, సామంత రాజు లైన రేచర్ల పద్మ నాయక, మల్యాల, గోన వంశస్తులు పరిపాలించారు. రుద్రమ దేవి పాలనా కాలంలో స్థానిక రాజు మల్యాల గుండా దండాధీశుడు (మల్యాల గుండన్న) కోటతో పాటు గణపసముద్రం చెరువు, సరస్సులను గోన గన్నారెడ్డి సహాయంతో నిర్మించారు. గణపసముద్రం చెరువు ఇప్పటికీ వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. చేపలు పెంచడం వల్ల మత్స్యకారులకు జీవనోపాధి కలుగుతోంది. మల్యాల గుండ దండాధీశుడు గోన బుద్దారెడ్డి కుమార్తెను వివాహం చేసుకున్నట్లు ప్రచా రంలో ఉంది. కాకతీయ రుద్రమదేవి పాలన అనంతరం ప్రతాపరుద్రుడు గణపురం రాజైన గణప రెడ్డి కుమారుడు గోన గన్నారెడ్డిని భూత్‌పూర్ యుద్ధం లో ఓడించాడు.

## మాంసం దుకాణాల్లో కరువైన పరిశుభ్రత

- తనిఖీలు మరిచిన అధికారులు
- ఎక్కడ చూసినా మాంసపు వ్యర్థాలు
- ఫుట్ పాత్ లపై కూడా యదేచ్ఛగా మాంసం అమ్మకాలు
- వ్యాపారులు పాటించాల్సిన నిబంధనల పట్టికలు ఎక్కడ...?

**కల్వకుర్తి,ఫిబ్రవరి 10,నవభూమి:-**మాంసం దుకాణాల వద్ద పరిశుభ్రత వాతావరణం ఏర్పరచడంలో జిహెచ్ఎంసి అధికారులు పూర్తిగా విఫలమైనారని ప్రజలు విమర్శిస్తున్నారు. కల్వకుర్తి నగరం లోని మటన్ మార్కెట్ దగ్గర ఉన్న మాంసం దుకాణాల్లో అపరిశుభ్రత కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. మాంసాన్ని శుభ్రం చేసే సమయంలో వ్యర్థ పదార్థాలను అక్కడే వదిలి వేయడం వల్ల కుళ్లిపోయి దుర్వాసన వస్తుందని స్థానికులు వాపోతున్నారు. మేకల,గొర్రెల చర్మాలు(తోలు), సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు కవర్లుతో కల్వకుర్తి మాంసం మార్కెట్ దుకాణం వెనుక ల అపరిశుభ్రతతో మురికి కాలువ ను తలపిస్తుంది. నిబంధనలను,నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలి మాంసం ప్రియులని నిలువెత్తున మోసానికి గురి చేస్తున్నారు. పేరుకపోతున్న వ్యర్థాలు మాంస0 దుకాణాలలో వ్యర్థాల తరలింపు సక్రమంగా లేకపోవడం వల్ల పలు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుచున్నాయి. వ్యర్థాలను నిల్వ చేయటం వల్ల దుకాణాల ఆవరణంలో తీవ్ర దుర్గంధంతో వాతావరణం కలుషితమై తీవ్ర అనారోగ్య సమస్యలు ప్రభలుచున్నాయని ప్రజలు తెలుపుతున్నారు. అలాగే కోడి, మేక,చేప మాంస వ్యర్థాలను రోడ్ల వెంబడి వెయ్యకుండా కఠిన చర్యలు తీసుకోని నగరంలోని చికెన్, మటన్,దుకాణాలను గుర్తించి వాటి నుండి వ్యర్థాలను సేకరించి తరలించే కట్టుదిట్టమైన చర్యలను జిహెచ్ఎంసి చేపట్టాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.జాడా లేని అధికారుల పర్యవేక్షణ మాంసం దుకాణాలపై ఆకస్మికంగా దాడులు జరిపి మాంసం నాణ్యత, పరిశుభ్రతను పర్యవేక్షించడం కాక ఆరోగ్య ప్రమాణాలను పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు జాడాలేదనే విమర్శలు వెల్లి వెతుకుతున్నాయి. జిహెచ్ఎంసి పరిధిలో అధికారులు తనిఖీలు ఎప్పుడు చేస్తారో వారికి తెలియాలి.అసలు అధికారులు తనిఖీలు చేస్తారా లేక నెల నెల మామూళ్ల తీసుకొని మౌనంగా ఉంటారా అంటూ ప్రజలు మండిపడుతున్నారు. కల్వకుర్తి నగరంలో సుమారుగా 20కి పైగా మాంసం దుకాణాలు ఉండగా జిహెచ్ఎంసి అధికారులు ఏ ఒక్కనాడు తనిఖీలు చేసి చర్యలు తీసుకున్న పాపానా పోలేదు. ఫుట్ పాత్ లపై సైతం మాంసం విక్రయాలు జరుగుతున్నాయి. ఏం మాంసం అమ్ముతున్నారో కూడా తెలియని పరిస్థితి వీటిని పట్టించుకోలేని అధికారులు మరి విధులు ఏం నిర్వహిస్తున్నారు సిహెచ్ఎంసి కమిషనర్ కు ఉన్నత అధికారులకే తెలియాలి.మాంసం వ్యాపారులు పాటించాల్సిన నిబంధనలు మాంసం వ్యాపారులు విధిగా తమ దుకాణాలలో చెత్తబుట్టలను, కంటేనర్లను, వేడి నీటితో శుభ్రం చేయాలని దుకాణం నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని దుకాణంలో పనిచేసే సిబ్బంది అప్రాన్లు, హెడ్ గేర్, విధిగా బాలే వాడాల్సి ఉంది. దుకాణ పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్, అవసరాల మేరకే నీటి నిలువ ఉంచాలి.ఇబ్బందికి చర్మవ్యాధి లేకుండా జాగ్రత్త పడాలి. దుకాణాలలో ఈగలు లేకుండా చూడాలి. బాల కార్మికులతో పని చేయించరాదు. వినియోగదారుల సౌకర్యార్థం ఫిర్యాదు చేసేందుకు సంబంధిత అధికారుల పేర్లు ఫోన్ నెంబర్లతో బోర్డును ఏర్పాటు చేయాలి. దీనిపై అధికారుల దృష్టి సాధించాలని నగర ప్రజలు సూచిస్తున్నారు.



# కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టర్స్



**కల్వకుర్తి,ఫిబ్రవరి 9,నవభూమి:-** కల్వకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గారు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాల పైన కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ల పైన, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసేలా గోడ పత్రికలను ముద్రించి రాత్రికి రాత్రే కల్వకుర్తి నియోజకవర్గం మొత్తం గ్రామ గ్రామాన,గిరిజన తండాల్లో గోడలకు అంటించడం జరిగింది. ఈ పోస్టర్లో కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను, వృద్ధులకు మరియు మహిళలకు యావత్ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ గద్దెనెక్కడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం చేసే విధంగా పోస్టర్లో అంశాలను ముద్రించడం జరిగింది.


# శివాల మహా పడిపూజలో కాంగ్రెస్ నాయకులు



**పెబ్బేరు ఫిబ్రవరి 10 (నవభూమి):** పెబ్బేరు మున్సిపల్ 7వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఎల్లస్వామి శివ స్వామి మాలధారణ వేసిన సందర్భంగా నేడు వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన మహా పడిపుజ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వనపర్తి ఎ.బ్లాక్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు విజయ్ వర్ధన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు వెంకట్ రాములు యాదవ్, జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్, జిల్లా బీసీ సెల్ నాయకులు బురమోని రాములు యాదవ్, మండల సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి, సత్యా నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఓటర్ల జాబితా విడుదల : ఎంపీడీవో శ్రీనివాసరావు

**వీపనగండ్ల ఫిబ్రవరి 11 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రజాభివృద్ధి కార్యాలయంలో నూతన ఓటర్ల జాబితా ప్రకటించామని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. రాబోయే ఎంపిటిసి, జడ్ పి టి సి ఎన్నికల నేపథ్యంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న ఓటర్ జాబితాను ఎంపీడీవో కార్యాలయంలో ప్రకటించామని తెలిపారు. ఓటరు జాబితాకు సంబంధించి సందేహాలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శేఖర్ గౌడ్, స్వప్న, కార్యాలయం కంప్యూటర్ సిబ్బంది



# మండల పరిధిలో పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి నరసింహ





**వీపనగండ్ల ఫిబ్రవరి 11 నవభూమి** వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, నాగర్ల బండ తండా లోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పునః చరణ తరగతులకు తప్పకుండా హాజరు కావాలని అన్నారు. పునఃచరణ తరగతులలో విద్యార్థులు ముఖ్యమైన పాఠ్యాంశాలలో సందేహాలు ఉంటే ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవచ్చని సలహా ఇచ్చారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు విద్యార్థులు సంపూర్ణ ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేయాలని తెలిపారు. గణితం, తెలుగు, ఆంగ్లము పాఠ్యాంశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సి ఆర్ పి నాగరాజు, ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్ రెడ్డి, అంజి పాల్గొన్నారు.

# పుట్టు పట్టుచీర కార్యక్రమాలకు హాజరైన మండల అధ్యక్షుడు గోదల బీరయ్య కాంగ్రెస్ నాయకులు

**వీపనగండ్ల ఫిబ్రవరి 11 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్యాతం కురుమయ్య ఆహ్వానం మేరకు వారి మనవరాలు పుట్టుచీర అలాగే కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అనుకలి శేఖర్ ఆహ్వాన మేరకు తన కుమార్తె పుట్టు పట్టు చీర కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదాల బీరయ్య, రైతు కమిటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఎస్ రవీందర్ రెడ్డి, గోపి, కావలి మహేష్, భరత్ కుమార్, మంత రాజు, కృష్ణ, శీను, శివ, సాయి, మీసాల నారాయణ, మీసాల శీను, పార్టీల నాయకులు పాల్గొన్నారు.





# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు



**(శ్రీరంగాపూర్- నవభూమి)** సోమవారం మండల పరిధిలోని కంబాలాపురం గ్రామంలో లివంకరమోని నాగయ్యలి మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న కంబలాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజుకి తెలుపగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు కంబలాపురం గ్రామం వెళ్లి వారి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మరియు మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న వంకరమోని నాగయ్య మృదేహానికి పూలమాలతో నివాళు లర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, కంబలాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు బుద్ధయ్య, లక్ష్మన్న, నాగరాల శంకర్, కొండయ్య, ఆనంద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి క్షేత్రాలను సందర్శించిన వ్యవసాయ శాఖ అధికారులు

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 10 (నవభూమి):** భీమారం మండలం లోని కొత్తపల్లి గ్రామం లోని వరి క్షేత్రాలను వ్యవసాయ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతిని మరియు కొన్ని పొలాల్లో చౌడు కూడా గమనించడం జరిగింది అని అన్నారు. కాండం తొలుచు పురుగు నివారణకి లాండ సైహాలోత్రిన్ మరియు క్లోరంతేనిప్రోలు 100మి, లి లేదా ఫ్లూబెండమైడ్ 40 గ్రామ్ లేదా కార్ టాప్ ఆఫ్ హైడ్రోక్లోరైడ్ 75 పర్సంట్ ఎస్ జి 200 గ్రామ్స్, లేదా క్లోరంతేనిప్రోలు 0.4 పర్సెంట్ గుళికలు 4కేజీ ఎకరానికి వేసి నివారించుకోవచ్చు అని తెలిపారు. మరియు చౌడు నివారణకు లిక్విడ్ సల్ఫర్ 40 పర్సెంట్ ఎస్సీ లేదా లిక్విడ్ సల్ఫర్ 56.6 పర్సెంట్ ఎస్సీ ని 10 కిలోల ఇసుకలో కలిపి ఒక ఎకరం పొలంలో పల్చగా నీళ్లు పెట్టి చల్లి మూడు రోజులు నీళ్లు ఎటు వెళ్లకుండా చూసినట్టయితే చౌడును చాలా వరకు నివారించవచ్చు అని అన్నారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్,ఏఈఓ అరుణ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపి గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 10 (నవభూమి):** భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరెపల్లి గ్రామం లో ఘనంగా పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పోడేటి రవి, మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఆరెపల్లి తాజా మాజీ సర్పంచ్ అనపర్తి రమేష్, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ దాసరి సంపత్, సీనియర్ నాయకులు వేల్పుల శ్రీనివాస్, నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ దుర్గం మల్లేష్, ఉస్కుమల్ల శ్రీనివాస్, గుండు తిరుపతి, దాసరి మాంతయ్య, సృజన్, ఫక్రుద్దీన్, దాసరి ప్రకాష్, బోయిని శ్రీను, పోతాం సమ్మయ్య, వెంకటేష్, జాడి రాజు, మామిడి మహేష్ తదితరులు పాల్గొన్నారు

